
కూకట్‌పల్లి ఎమ్మెల్యే నివాసంలో హౌజ్ అరెస్ట్‌లో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ నేతలు

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఇంటి వద్ద పోలీసులు

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి బాధాకరం

కూకట్‌పల్లిలో తన నివాసంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

అల్లాపూర్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు, పార్టీ నేతలు

గృహ నిర్బంధంలో సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

- ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్‌ను నాశనం చేయొద్దు
- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లను హౌజ్ అరెస్టు చేసిన పోలీసులు
- రోడ్లపై ఆందోళన చేసిన నాయకులు, కార్యకర్తలు

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 13 : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడం బాధాకరమని, నగరంలో జీవిస్తున్న ప్రజలంతా కలిసిమెలిసి ఉండేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, మందాడి శ్రీనివాస్‌రావు, ఆవుల రవీందర్‌రెడ్డి, పండాల సతీశ్‌గౌడ్, మాజీ కార్పొరేటర్లు పగుడాల బాబురావు, తూము శ్రావన్‌కుమార్‌లను పోలీసులు హౌజ్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ... సైబరాబాద్ కమిషనరేట్ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రులుగా పనిచేసిన చంద్రబాబు, రాజశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రావుల పాలనలో హైదరాబాద్‌లో ఎలాంటి గొడవలు జరుగలేదన్నారు. నిన్న నగరంలో మొదటిసారిగా ఒక ఎమ్మెల్యే.. మరొక ఎమ్మెల్యే ఇంటికి వెళ్లి దాడులు చేశారని, ఈ సంఘటనలో పోలీస్ యంత్రాంగం పూర్తిగా విఫలమైందన్నారు. ఇద్దరు ఎమ్మెల్యేల మధ్య గొడవను ప్రజలపై రుద్దడం సరికాదని, వారిద్దరు వాడుతున్న భాషను మార్చుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు వీధి రౌడీల్లా దాడులు చేసుకునే సంస్కృతి మంచిది కాదన్నారు. ఇప్పటికే ప్రజలు హైడ్రా పేరుతో భయభ్రాంతులకు గురవుతున్నారని, ఈ సంఘటనతో ప్రజలను బయపెట్టొద్దని కోరారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని సీపీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి 125 కిలోమీటర్లు తిప్పడం ఎంతవరకు కరెక్ట్ అని? మేమేమైనా దొంగలమా? అని పోలీసులను ప్రశ్నించారు. ఎమ్మెల్యేలను, కార్పొరేటర్లను హౌజ్ అరెస్ట్ చేసి ఇబ్బందులు పెట్టడం సరికాదని, పోలీసులు వినాయక నిమజ్జనం ఏర్పాట్లను చూసుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరిపై దాడులు చేసే సంస్కృతి నాది కాదన్నారు. నిన్న ఎమ్మెల్యేల మధ్య జరిగిన సంఘటనలో బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని, నగరంలో ప్రశాంతమైన వాతావరణాన్ని కాపాడేలా సీఎం చర్యలు తీసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నేతల గృహ నిర్బంధం

దుండిగల్, సెప్టెంబర్ 13: కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఇంట్లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తామని, ఇందులో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, నేతలతోపాటు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సైతం పాల్గొంటారని గురువారం అర్ధరాత్రి ప్రకటన విడుదల చేసిన నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. ఓ వైపు బీఆర్ఎస్ పార్టీ టికెటుపై గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్న క్రమంలో పోలీసులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జీహెచ్ఎంసీ కార్పొరేటర్ల ఇండ్ల వద్ద పోలీసులను తెల్లవారుజాము నుంచే పెద్ద సంఖ్యలో మోహరించారు. శంభీపూర్‌లోని ఎమ్మెల్సీ నివాసాన్ని వందలాది మంది పోలీసులు చుట్టు ముట్టడంతో పాటు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నివాసానికి బయలుదేరిన కౌశిక్‌రెడ్డిని, శంభీపూర్‌రాజును అడ్డుకుని గృహ నిర్బంధం చేశారు. మేడ్చల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, అదనపు డీసీపీ పురుషోత్తం, ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి పర్యవేక్షణలోనే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను హౌజ్ అరెస్ట్ చేశారు. వారికి మద్దతుగా నిలిచిన కార్యకర్తలను అక్కడి నుంచి వేరే ప్రాంతాలకు తరలించారు. జీడిమెట్ల డివిజన్, దండమూడి ఎన్‌క్లేవ్‌లోని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ నివాసం వద్ద పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు నేతృత్వంలో పోలీస్ పహరా కొనసాగింది. అదే విధంగా సూరారం, జగద్గిరిగుట్ట కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్ తదితరులను ఇంట్లో నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారు. నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు.

బీఆర్ఎస్ కార్పొరేటర్, నేతల అరెస్ట్

మియాపూర్, సెప్టెంబర్ 13: మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పిలుపు మేరకు ఎమ్మెల్యే గాంధీ నివాసంలో బీఆర్ఎస్ శ్రేణుల సమావేశానికి హాజరవుతున్న తమను పోలీసులు అక్రమంగా నిర్బంధించి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారని వివేకానందనగర్ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, బీఆర్ఎస్ నాయకులు మాధవరం రంగారావు ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేటర్ రోజాదేవి రంగారావు మాట్లాడుతూ.. తమతో పాటు పార్టీ నేతలను అకారణంగా హౌజ్ అరెస్ట్ చేసి, స్వయంగా ఎమ్మెల్యే గాంధీయే తన నివాసంలో సమావేశానికి రావాలని ఉపాహార భోజనాలు ఏర్పాటు చేసినట్లు మీడియా ముఖంగా ప్రకటించారని, బయలుదేరిన మమ్ములను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి ఠాణాకు తరలించారన్నారు. తమ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వారిని పోలీసులు అరెస్ట్ చేయకుండా పార్టీ సమావేశానికి వెళుతున్న తమను నిర్బంధించడం ఎంత వరకు సమంజసమని రోజాదేవి రంగారావు ప్రశ్నించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు ఆంజనేయులు, సతీశ్, నర్సింహారెడ్డి, కొండల్‌రావు, మాధవీ తార, విక్రమ్, జగన్, కిరణ్, మధు, ప్రవీణ్, రవి, హరీశ్, నవీన్, చేరన్, సంతోష్, విష్ణు, సంతోషం, హరీశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేతల అరెస్ట్

జగద్గిరిగుట్ట, సెప్టెంబర్ 13 : ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, అరెకపూడి గాంధీల వివాదం నేపథ్యంలో శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్టులు చేపట్టారు. జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ పలువురు నేతలను ఠాణాకు తరలించారు. కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు నివాసంలో ఉండటంతో ఈ ప్రాంతం బీఆర్ఎస్ నేతలు అక్కడికి వెళ్తారనే సమాచారంతో నియంత్రణకు దిగారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. సాయంత్రం పోలీసులు వారిని వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

బీఆర్ఎస్ నేత సాయిబాబా హౌజ్ అరెస్టు

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 13: శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యల్లో భాగంగా శేరిలింగంపల్లి బీఆర్ఎస్ సీనియర్ నాయకులను పోలీసులు గృహ నిర్బంధం చేశారు. శుక్రవారం ఖాజగూడలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాను రాయదుర్గం పోలీసులు అడ్డుకుని కార్యాలయంలో నిర్బంధించారు. సాయిబాబాతో పాటు గచ్చిబౌలి డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను ఈ సందర్భంగా హౌజ్ అరెస్టు చేశారు.

పోలీసుల అదుపులో జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్

కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లో హౌజ్ అరెస్ట్‌లో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు

గొట్టిముక్కల పెద్ద భాస్కర్ సహా పలువురి అరెస్ట్

సిటీబ్యూరో, సెప్టెంబర్ 13(నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడికి పాల్పడిన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ నివాసాన్ని ముట్టడించేందుకు బీఆర్ఎస్ నాయకుడు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు ర్యాలీగా వచ్చి, గాంధీ నివాసంలోకి వెళ్లేందుకు యత్నించారు. దీంతో అప్పటికే అక్కడ మోహరించి ఉన్న పోలీసు బలగాలు భాస్కర్‌తోపాటు పార్టీ శ్రేణులను అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. తమ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై దాడి చేసిన దుండగులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పార్టీ సమావేశానికి హాజరయ్యేందుకు ప్రశాంతంగా వెళ్తుంటే తమను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసినట్లు ఆరోపించారు.


సమావేశానికి బయలుదేరిన వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, పార్టీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు

అల్లాపూర్: బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్ద నర్సింహ యాదవ్, బాలానగర్ డివిజన్ ఆవుల రవీందర్‌రెడ్డిలను హౌజ్ అరెస్టు చేసిన పోలీసులు

ఖాజగూడలో బీఆర్ఎస్ నేత, మాజీ కార్పొరేటర్ సాయిబాబాను హౌజ్ అరెస్టు చేస్తున్న పోలీసులు

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం: ఎమ్మెల్యే

అనారోగ్యంతో వైద్యశాలలో చేరిన పేదలకు సీఎం సహాయనిధి వరంలాంటిదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మూసాపేట డివిజన్ భరత్‌నగర్ కాలనీకి చెందిన పవన్‌సింగ్ కుటుంబ సభ్యులకు రూ.75వేల సీఎం రిలీఫ్‌ఫండ్ ఎల్ఓసీని ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అనారోగ్యంతో వైద్యశాలలో చేరి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పేదలకు సీఎం రిలీఫ్‌ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.
– కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 13

మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో శుక్రవారం ఏర్పాటు చేసిన 'ఇంటర్నేషనల్ ఆర్ట్‌షో 2024'ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా హాజరై టాటా ఇనిస్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ ప్రతినిధి డాక్టర్ అమిత్ సధుఖాన్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం కళాకారులతో కలిసి ప్రదర్శనలో ఉంచిన చిత్రాలను, శిల్పాలను తిలకించారు. ఈ ప్రదర్శనలో 200 మంది కళాకారులు 200 ఆర్ట్‌వర్క్స్‌ను ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.
– కొండాపూర్, సెప్టెంబర్ 13

కష్టాల్లో ఉన్న కార్మికులకు అండగా ఉంటా..

కేపీహెచ్‌బీ కాలనీ, సెప్టెంబర్ 13: కష్టాల్లో ఉన్న కార్మికులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం రోడమేస్త్రి నగర్‌లో భవన నిర్మాణ పనులు చేస్తుండగా రమేశ్ అనే కార్మికుడు విద్యుత్ షాక్‌కు గురై వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. ఆ భవనాన్ని నిర్మిస్తున్న బిల్డర్ వీరన్నగౌడ్ నిర్లక్ష్యంగా వ్యవహరించగా.. బాధితుడి కుటుంబసభ్యులు కార్మిక సంఘం నాయకుడిని ఆశ్రయించారు. వెంటనే స్పందిన రవిసింగ్.. బిల్డర్ వీరన్నగౌడ్‌ను సంప్రదించి.. బాధిత కార్మికుడు రమేశ్‌ను ఆదుకోవాలని కోరారు. ఆ బిల్డర్ నుంచి నష్టపరిహారం, వైద్య ఖర్చుల కింద ఆరు లక్షలు బాధిత కుటుంబానికి అందించాడు. కార్మిక సంఘం నేతలు అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్ పాల్గొన్నారు.

రసాయన వ్యర్థాల కలుషితం.. మృత్యువాత పడిన చేపలు

కుత్బుల్లాపూర్,సెప్టెంబర్13 : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ ఫాక్స్‌సాగర్ చెరువులో రసాయన వ్యర్థాల కలుషితంతో చేపలు మృత్యువాతపడ్డాయి. విషయం తెలుసుకున్న జిల్లా ఫిషరీస్ అధికారి పూర్ణిమతోపాటు ఫిషరీస్ సొసైటీ ప్రతినిధులు సందర్శించి పరిశీలించారు. కాగా, చెరువు చుట్టుపక్కల ప్రాంతంలో పారిశ్రామిక సంస్థల నుంచి అక్రమంగా చెరువులో రసాయన వ్యర్థాలు వేయడం ద్వారా చేపలకు ఆక్సిజన్ శాతం తగ్గడంతోనే మృతి చెందినట్లు అంచనా వేశారు. కాగా, చేపలు పట్టుకొని ఆధారపడే కుటుంబాలకు న్యాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, ఎంత నష్టం వాటిల్లిందనే దానిపై నిర్ధారణ చేస్తామని హామీ ఇచ్చారు.

ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి, దేశానికి తీరనిలోటు

విప్లవ మేధావి, కమ్యూనిస్టు యోధుడు సీతారం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి, దేశానికి తీరని లోటు అని సీపీఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు. సీపీఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మృతికి సంతాపంగా షాపూర్‌నగర్‌లోని సీపీఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు ఈ.దేవదానం, ఆర్.స్వాతి, కె.శ్రీనివాస్, టీవీఎస్ రమణ, జి.వెంకన్న, సైదులు, మైసయ్య, మల్లారెడ్డి, శ్రీశైలం, బాషా, కరుణాకర్, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
– దుండిగల్, సెప్టెంబర్ 13

మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారం

ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న ఎంఈవో, పీఆర్‌టీయూఎస్ ప్రతినిధులు

దుండిగల్,సెప్టెంబర్13: ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని దుండిగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయ హాల్‌లో మండల విద్యాశాఖాధికారి హరిశ్చంద్ర ఆధ్వర్యంలో శుక్రవారం మండలస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుకు పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బాచుపల్లి మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, బాచుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల అధ్యాపకురాలు సుధ, నిజాంపేట్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు టి.రామతులసి, నిజాంపేట్ జడ్పీ ఉన్నత పాఠశాల టీచర్ పి.నిర్మల, నిజాంపేట్ ప్రాథమిక పాఠశాలకు చెందిన సీహెచ్.శాంతి మండల విద్యాశాఖాధికారి చేతులమీదుగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పీఆర్‌టీయూటీఎస్ బాచుపల్లి మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పర్మగళ్ల నర్సింహులు, మాలి ప్రమోద్ కుమార్‌రెడ్డి పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాచుపల్లి,నిజాంపేట్ ఉన్నత పాఠశాలల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రామ క్రిష్ణ, రఘునాథ్, మండల శాఖ అసోసియేట్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కార్యదర్శి శివప్రసాద్, ఉపాధ్యాయులు విమల, మంజులత తదితరులు పాల్గొన్నారు.

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు, ప్రజల తరపున అహర్నిశలు పోరాడిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ సీతారామ్ ఏచూరి అని, ఆయన మృతి పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ, శుక్రవారం శేరిలింగంపల్లిజోన్ సీపీఐ(ఎం)ఆధ్వర్యంలో చందానగర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సీతారామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐఎం జోన్ కమిటీ సభ్యులు, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.
– కొండాపూర్, సెప్టెంబర్ 13

చందానగర్‌లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొండాపూర్, సెప్టెంబర్ 13: గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ ప్రధాన రహదారి పక్కన గుర్తు తెలియని వ్యక్తి(35) పడి ఉండటాన్ని గుర్తించి, ముఖంపై నీళ్లు చల్లినప్పటికీ స్పందనలేదు. పరిశీలించగా అతడు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి సంబంధించిన ఎలాంటి వివరాలు లభించకపోవడంతో మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దవాఖానకు తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు చందానగర్ పోలీసులు తెలిపారు.

BEFORE THE HON'BLE TELANGANA STATE CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT : HYDERABAD
F.A.I.A 1838 of 2024
IN
F.A.No. 817 of 2023

BETWEEN:
Mohd. Furruq Jahangir,
.... Petitioner/Appellant
A N D
Vinay Kumar ..Respondents/ Respondents
To,
Represented by The Manager 1 for and on behalf of Vinay Kumar, Executive Customer Relations Amazon.com Space, building No.12 C, Raheja Mind Space Entrance Gate, Mindspace, HUDA Techno Enclave, HITEC City, Hyderabad, Telangana 500008.

Take notice that the above named Appellant Mohd. Furruq Jahangir, Party in Person, with address H.No. 15-89, Wadi-E-Huda, Pahadi Sharif Main Road, Hyderabad 500005, filed the above First Appeal against the orders of the District Consumer Commission-II, Hyderabad, in C.C. No. 717 of 2022 dated: 06.10.2023, before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad. The above F.A.I.A.No. 1838 of 2024 is coming for your appearance on **17.10.2024** and you are arrayed as Respondent No.1 in the above Appeal. Therefore, you are hereby called upon to appear in person or through an advocate before the Hon'ble Telangana State Consumer Disputes Redressal Commission, Hyderabad on **17.10.2024 at 10.30 am.,** in the above matter, otherwise the matter will be decided in accordance with law by setting you ex-parte.

Sd/- MOHD. FURRUQ JAHANGIR,
Party in Person Ph: 6304 801237

వ్యాపార విస్తరణకు గొప్ప అవకాశం 'ఇండెక్స్ పో'

ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు సురేశ్ కుమార్ సింగాల్

కార్యక్రమాన్ని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు సురేశ్‌కుమార్ సింగాల్ తదితరులు

మాదాపూర్, సెప్టెంబర్ 13: సాంకేతిక ప్రక్రియలను తెలుసుకొని తమ ఉత్పాదకతను మెరుగుపరుచుకోవడంతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందని ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు సురేశ్ కుమార్ సింగాల్ అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఇండెక్స్ పో 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫ్‌టీసీసీఐ అధ్యక్షుడు సురేశ్ కుమార్ సింగాల్ విచ్చేసి ఎంఎస్ఎంఈ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్, ఇండోర్ ఇన్నోలైన్ ప్రై.లి. ఎండీ ఆర్కే అగర్వాల్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. సాంకేతిక ప్రక్రియలను తెలుసుకొని తమ ఉత్పాదకతను మెరుగుపర్చుకోవడంతో పాటు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి ఈ వేదిక ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. భారతదేశం నలుమూలలలోని హైదరాబాద్, విజయవాడ, బెంగళూరు, విశాఖపట్నం, చెన్నై, ముంబై వంటి నగరాల నుంచి 100కు పైగా ఎగ్జిబిటర్లు విచ్చేసి తమ ఉత్పత్తులను ప్రదర్శించడం గొప్ప విషయమన్నారు. ఈ నెల 15వ తేదీ వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో లేజర్ కటింగ్ మిషన్లు, చేతి పనిముట్లు, మిషన్ టూల్స్, స్టీల్ ఉత్పత్తులు, ఆటోమేషీన్, ఇంజినీరింగ్ ఉత్పత్తులను ప్రదర్శించారు.

విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

అల్లాపూర్, సెప్టెంబర్ 13:అల్లాపూర్ డివిజన్ లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని టీజీఎస్‌పీడీఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అలీ ఫారూక్‌ను కలిసి కార్పొరేటర్ సబీహాబేగం వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని ఆయా కాలనీల్లో నూతన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఏబీ కేబుల్, హెడ్‌ఎల్‌టీ కేబుల్ తదితర సమస్యలను పరిష్కరించాలని కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్‌గౌసుద్దీన్ పాల్గొన్నారు.

బాలానగర్ : ఫతేనగర్‌లో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ పండాల సతీశ్‌గౌడ్, భక్తులు

బాలానగర్: గణపతిని దర్శించుకున్న కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, భక్తులు

ఘనంగా గణపతి పూజలు

భగత్‌సింగ్ నగర్ కేపీహెచ్‌బీలో..

మూసాపేట:డివిజన్ పరిధిలో అసోసియేషన్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి దర్శించుకుని అన్నదానాన్ని ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావన్‌కుమార్, మాజీ కౌన్సిలర్ సీహెచ్.సత్యనారాయణ

అల్లాపూర్:శ్రీవివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బొల్లు శ్రీనివాస్‌రావు ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్‌గౌసుద్దీన్

అభినందనలు

గచ్చిబౌలిలోని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్ విభాగం ప్రొఫెసర్ అజైలియా నియుమై 'అంత్యజా' సగ జర్నల్‌లో చీఫ్ ఎడిటర్‌గా నియమితులైనట్లు వర్సిటీ యాజమాన్యం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. వర్సిటీ అధ్యాపకురాలికి అరుదైన గౌరవం దక్కడంపై అధ్యాపక బృందం, యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలిపింది.
– కొండాపూర్, సెప్టెంబర్ 13

సంస్మరణ సభ

సగర సంఘం నేత గిన్నె భీమయ్య సంస్మరణ సభ జగిద్గిరిగుట్ట సగర సంఘం ఆధ్వర్యంలో వెంకటేశ్వరనగర్‌లోని సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఆయన అకాల మరణం సంఘానికి తీరని లోటని సంఘ పురోగతికి భీమయ్య చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన పేరు శాశ్వతంగా నిలిచిపోయేలా సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. కార్యక్రమంలో సంఘం నేతలు ఆస్కాని మారుతీ సాగర్, ఉప్పరి శేఖర్‌సగర, హరికిషన్ సగర, సత్యం, మారుతీ, కేపీరాములు, ఆంజనేయులు, రామ్, సీతారాం, శ్రీనివాస్, గంగాధర్, కొండయ